750) శంకరాభరణం

ప॥ ఊన్నచోనే మూడు లోకాలూహించి చూచితే నీవే। కన్నచోటనే వెదకి కానడింతే కాక॥

చ॥ యెక్కడ వొయ్యేడి జీవుడేది వైకుంఠము। యిక్కడ హరి యున్నాడు హృదయమందే।
ముక్కున నూరుపు మోచి ముంచి పుణ్యపాపాల-। కక్కసాన జిక్కి తమ్ము గాన డింతే కాక॥

చ॥ యేమి విచారించీ దేహి యెందు దేవుని వెదకీ। కామించి యాత డిన్నిటా గలిగుండగా।
దోమటి సంసారపుదొంతికర్మముల జిక్కి। కాముకుడై కిందుమీదు గాన డింతే కాక॥

చ॥ యేవిధులు తా జేసీ యెవ్వరి నాడగబోయీ। శ్రీవేంకటేశ్వరుసేవ చేతనుడగా।

********************************************************************************



భావ మాతడుగాను బ్రతికె నిదెవో నేడు। కావరాన నిన్నాళ్ళు కాన డింతే కాక॥